నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 8 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 8, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



గాజులగట్టు గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## అభివృద్ధిని చూసి కళ్లకద్దుకుంటున్నారు..

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన
- ప్రతిపక్షాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు.. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- గూడూరు మండలంలోని 12 గ్రామాల్లో సుడిగాలి పర్యటన
- రూ.22కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2

## బీసీలకు ప్రభుత్వ చేయూత

- రూ.లక్ష సాయంలో వారి కుటుంబాల్లో వెలుగులు
- మరో పదేళ్లు సీఎం కేసీఆర్ పాలనే..
- డోర్నకల్‌లో 1200మందికి దళితబంధు.. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- బీసీలకు రూ.కోటీ 88లక్షల విలువైన చెక్కుల పంపిణీ

2



తొర్రూరులో పాలకేంద్రం సమీపంలో మంత్రి కేటీఆర్ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి దయాకర్‌రావు, కలెక్టర్ శశాంక



బీసీబంధు లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# రేపు తొర్రూరుకు మంత్రి రామన్న

12వేల మందితో భారీగా బైక్ ర్యాలీ

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్, పాలకుర్తిలో 50 పడకల వైద్యశాలకు తొర్రూరులోనే శంకుస్థాపన
- మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ
- పాలకేంద్రం పక్కన సభాస్థలాన్ని పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు
- సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఈ నెల 9వ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో పర్యటించనున్నారు. తొర్రూరు మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఇక్కడే కొడకండ్లలో నిర్మించనున్న మినీ టెక్స్‌టైల్ పార్కుకు, పాలకుర్తిలో రూ.17.50కోట్లతో 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్న సమయంలో తొర్రూరులో 20వేల మందితో భారీ బహిరంగ సభ, అంతకు ముందు 12వేల మందితో తొర్రూరులో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించనున్నారు. కాగా, శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కలెక్టర్ శశాంక, స్థానిక నేతలతో కలిసి పాలకేంద్రం సమీపంలో బహిరంగ సభ కోసం స్థలాన్ని పరిశీలించారు. సభ సక్సెస్, ప్రజల తరలింపు తదితర అంశాలపై తొర్రూరులోని పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

- తొర్రూరు, అక్టోబర్ 7

8

## కాంగ్రెస్‌వి గ్యారంటీలేని హామీలు

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవు?
- ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- 9న తొర్రూరులో కేటీఆర్ సభకు భారీ తరలిరావాలి
- పెద్దవంగరలో 300మందితో భారీగా బైక్ ర్యాలీ
- ముఖ్య నేతల సమావేశంలో మంత్రి దయాకర్‌రావు

8లో

సీఎం కేసీఆర్ సంక్షేమ సారథి అని, దేశం అబ్బురపడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శనివారం ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్, జడ్పీచైర్‌పర్సన్ బిందుతో కలిసి గార్ల మండలంలో రాంపురం పాకాల ఏటిపై రూ.15 కోట్లతో హై లెవల్ బ్రిడ్జి, బయ్యారం ఏజెన్సీలో రూ.50కోట్లతో రహదారులు, బ్రిడ్జిల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదం బీఆర్‌ఎస్ పార్టీకే ఉందని, కాంగ్రెస్, బీజేపీకి కనీసం ఓటు అడిగే హక్కే లేదని మంత్రి అన్నారు. ఏజెన్సీలోని గిరిజన రైతులకు పోడు పట్టాలిచ్చి దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు రాజ్యాధికారం కట్టబెట్టినట్లు తెలిపారు. గతంలో ఏజెన్సీ గ్రామాల్లోని రహదారుల పరిస్థితి దారుణంగా ఉండేదని, ఇప్పుడు గ్రామాల్లో ఆ పరిస్థితి లేదని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పల్లె ప్రగతితో రూపురేఖలు మారాయని మంత్రి వివరించారు.

# సీఎం కేసీఆర్ సంక్షేమ సారథి

- బయ్యారం/గార్ల, అక్టోబర్ 7

దేశం అబ్బురపడేలా తెలంగాణ అభివృద్ధి

- తెలంగాణలో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు
- ప్రజల ఆశీర్వాదం బీఆర్‌ఎస్ పార్టీకే..
- నెరవేరిన పాకాల ఏరుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కల
- గిరిజన, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్
- బయ్యారం, గార్ల ఏజెన్సీలో రూ.75కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్‌పర్సన్ బిందు



గార్ల: పాకాల ఏరుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యవతి, చిత్రంలో ఎంపీలు కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీచైర్‌పర్సన్ బిందు